జిఒ 85తో గ్రామీణ ప్రజలకూ నష్టమే

ప్రజాశక్తి - కడప అర్బన్: జీవో నంబరు 85 వల్ల వైద్యులతో పాటు గ్రామీణ ప్రజలకు నష్టమేనని ఆంధ్రప్రదేశ్ పిహెచ్‌సి డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రాఘవేంద్ర పేర్కొన్నారు. శనివారం జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయం ఎదుట నల్ల రిబ్బన్ కట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో నంబర్ 85 వల్ల గ్రామాల్లోని పిహెచ్‌సిలలో సేవలందిస్తున్న ఎంబిబిఎస్ వైద్యులు ఉన్నత విద్యకు దూరం అవుతారని చెప్పారు. ఇది వారి హక్కులను కాలరాసినట్టేనని పేర్కొన్నారు. దీని వల్ల భవిష్యత్తు అంధకారం అయిపోతుందని వాపోతున్నారు. పీజీ వైద్య విద్య చేసిన తరువాత కూడా పిహెచ్‌సిలో పని చేస్తామని వైద్యులు చెప్తున్నా అధికారులు ఆ ప్రతిపాదనను ఒప్పుకోవట్లేదని తెలిపారు. ప్రభుత్వం సత్వరం స్పందించి చర్చలు జరిపి జీవో నంబర్ 85 ని రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎపిపిహెచ్‌సి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ వినయ్ కుమార్, కోశాధికారి డాక్టర్ మొహమ్మద్ తాహా, వైద్యులు పాల్గొన్నారు.

ఆర్థికాభివృద్ధికి ప్రణాళికను రూపొందించాలి

- కలెక్టర్ శివశంకర్ లోతేటి

ప్రజాశక్తి - కడప

స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్-2047 ఆశయ సాధనలో భాగంగా జిల్లా ఆర్థికాభివృద్ధికి లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ దిశగా ముందడుగు వేయాల్సి కలెక్టర్ శివశంకర్ లోతేటి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని సభాభవన్‌లో స్వర్ణ ఆంధ్ర విజన్- 2047 ప్రణాళిక రూపకల్పనపై కలెక్టర్ డిఆర్‌ఒ గంగాధర్ గౌడ్‌తో కలిసి అన్ని శాఖల జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు దూర దృష్టితో విజన్ ఆంధ్ర - 2047 తీసుకొచ్చారన్నారు. ప్రతి జిల్లాలోని కీలక రంగాలపైన దృష్టి సారించి అభివృద్ధి ప్రణాళికను రూపొందించాలన్నారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా రానున్న ఐదు సంవత్సరాలలో జిల్లాను అభివృద్ధి చేసే విధంగా ఆయా శాఖలు ఈ నెల 30లోగా మండల విజన్ ప్రణాళికలు రూపొం దించాలన్నారు. జిల్లాలోని అన్ని శాఖలు లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటికి అమలు చేయడానికి నూతన ఆలోచనలతో జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ రూపొ ందించి అక్టోబర్ 15లోగా నివేదించాల్నారు. స్వర్ణాంధ్ర- స్వర్ణ కడప 2047 పై పెద్ద ఎత్తున ప్రజల్లో అవగాహన కల్పించి ప్రజలు తమ అభిప్రాయాలను తెలిపే విధంగా క్యూఆర్ కోడ్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. అభిప్రాయ సేకరణను విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లేలా చేయాలన్నారు. జిల్లాలోని 36 మండలాలు, ఏడు మున్సిపాలిటీ, కడప కార్పొరేషన్‌లో జిల్లా విజన్ ప్లాన్ పై ఫీడ్‌బ్యాక్ సేకరిస్తామని అన్నారు. మండల స్పెషల్ ఆఫీసర్లు ఈనెల 30 నాటికి మండల విజన్ యాక్షన్ ప్లాన్‌ను రెడీ చేసి అందజేయాలన్నారు. ప్రతి రంగంలో 15 శాతం అభివృద్ధిని నిర్దేశించుకోవాలన్నారు. జిల్లాలో దేశ ప్రఖ్యాతిగాంచిన పరిశ్రమలు ఉన్నాయని, ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చర్ క్లస్టర్ కల్గిన కొప్పర్తి పారిశ్రామికవాడ పారిశ్రామిక ప్రగతికి సోపానాలు కానున్నాయన్నారు. జిల్లాలో సోలార్, విండ్ వంటి రెన్యువల్ ఎనర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శివశంకర్ లోతేటి

జిల్లాలో హార్టికల్చర్‌కు ఎక్కువ ప్రాధాన్యం ఉన్నందున ఆదిశగా అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలన్నారు. జిల్లాలో అపారమైన ఖనిజ నిధులు ఉన్నందున వాటి వృద్ధికి ఆర్థిక ప్రణాళికలు తయారు చేయాలన్నారు. జిల్లాలోని టూరిజం, టెంపుల్ టూరిజం అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలన్నారు. జిల్లాలో దాదాపు 30 శాతం అటవీ అడవులు విస్తరించి ఉండటంతో వాటి నుంచి ఎకో టూరిజం ద్వారా ఆదాయ వనరులు సమకూరేలా ప్రణాళికల రూపొ ందించాలని సూచించారు. ఈ నెల 21 నుంచి వచ్చే నెల అక్టోబర్ 5 వరకు ప్రజా ప్రతినిధులు రైతులు, జిల్లా ప్రముఖులతో సమావేశాలు ఏర్పాటు చేసి సలహాలు, సూచనలు తీసుకొని జిల్లా ప్రణాళికలో పొందుపరుస్తామన్నారు. విద్యాసంస్థలలో విజన్ ఆంధ్ర 2047 కాంపిటీషన్స్ కండక్ట్ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్‌డిఒలు వెంకటపతి, శ్రీనివాసులు, చంద్రమోహన్, వెంకటేశం, ఎస్‌డిసి కౌసర్ భాను, జడ్‌పి సిఇఒ సుధాకర్ రెడ్డి, డిపిఒ ప్రభాకర్ రెడ్డి, సిపిఒ వెంకట్రావు, జిల్లా వ్యవసాయ శాఖ జెడి నాగేశ్వరరావు, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి సురేష్ కుమార్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజు, డిఆర్‌డిఎ పీడీ ఆనంద్ నాయక్, మెప్మా పీడీ సురేష్ రెడ్డి, ఎస్‌సి కార్పోరేషన్ ఇడి డాక్టర్ బ్రహ్మయ్య, సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి, జిల్లా విద్యాశాఖ అధికారి అనురాధ, ఎన్‌ఐసి విజయ్‌కుమార్,మండల, నియోజకవర్గ అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-చెన్నూరు : ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని కమలాపురం శాసనసభ్యులు పుత్త కృష్ణ చైతన్యరెడ్డి అన్నారు. మండలంలోని ఉప్పరపల్లిలో శనివారం 'ఇది మంచి ప్రభుత్వం ఎందుకంటే' కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వంద రోజులలో సాధించిన ప్రగతిని ప్రజలకు తెలియజేసేందుకు కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు పాటు పడుతున్నారన్నారు. త్వరలోనే సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోనునట్లు ఆయన తెలిపారు. మండలంలో రూ4 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నారని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఉప్పరపల్లి పంచాయతీలో అభివృద్ధి పనులకు గాను రూ. 40 లక్షలు మంజూరు అయ్యాయన్నారు. చెన్నూరులో పేదలకు ఆకలి తీర్చేందుకు అన్నక్యాంటీన్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి పరిమళ జ్యోతి, తహశీల్దార్ జీవన్ చంద్రశేఖర్, ఇఒపిఆర్‌డి సురేష్ బాబు, వ్యవసాయాధికారి శ్రీదేవి, ఎపిఎం గంగాధర్, ఎంఇఒ గంగిరెడ్డి, ట్రాన్స్ కో ఎఇ రామలింగారెడ్డి, హౌసింగ్ ఎఇ మినీల్ కుమార్, నాయకులు కల్లూరు విజయభాస్కర్ రెడ్డి, గాజులపల్లి రామకోటి రెడ్డి, ఇంది రెడ్డిశివారెడ్డి, కుంచెం రామకృష్ణారెడ్డి, గుమ్మల్ల మల్లికార్జున రెడ్డి, రామచంద్రారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

ప్రగతికి సోపానాలు.. అంగన్వాడీ కేంద్రాలు

ప్రజాశక్తి-కలసపాడు : విద్యా ప్రగతికి సోపోనాలు అంగన్వాడీ కేంద్రాలని ఐసిసిడిఎస్ సిడిపిఒ లక్ష్మీదేవి, సూపర్‌వైజర్ హరిప్రియ పేర్కొన్నారు. మండలంలోని మహబూబ్‌నగర్, పాత రామాపురం అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచి ఆహ్లాద వాతావరణంలో విద్యార్థులకు చక్కని సృజనాత్మక శక్తినిచ్చే ఉపాధ్యాయులతో అంగన్వాడీ కేంద్రాలు నడుస్తున్నాయని తెలిపారు. ఆయా సెంటర్లలో ఉపాధ్యాయులు టిఎల్‌ఎంలు చక్కగా తయారు చేసుకుని విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందిస్తున్నారని చెప్పారు. ఆటపాటలతో, వారిలో మంచి సృజనాత్మకతను పెంచే విధంగా చక్కటి రైమ్స్‌తో, విద్యార్థులను ఆకట్టుకోవాలన్నారు. తల్లిఒడి తరువాత చిన్నారులకు అంగన్వాడి టీచర్లే వారి ఆలనా పాలనతోపాటు విద్యాబుద్ధులు నేర్పుతారన్నారు. నిత్యం అంగన్వాడీ కేంద్రాల పర్యవేక్షణ చేస్తున్నామని, చిన్నారులకు, గర్భిణులకు, బాలింతకలు పౌష్టికాహారం అందిస్తున్నామని చెప్పారు.

నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

లక్ష్య సాధనకు సిద్ధం కావాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

విద్యార్థులు ఉన్నత లక్ష్య సాధనకు సిద్ధంగా ఉండాలని కెఎస్‌ఆర్ఎం ఇంజినీరింగడ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.వి. ఎస్. మూర్తి పేర్కొన్నారు. శనివారం ఫ్రె షర్స్‌కు స్వాగతం పలు కుతూ ఆర్బబ్ద్ ఉత్సవం నిర్వహించారు. కార్యక్రమం ఆద్యంతం కేరింతలతో సాగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికీ ఒక లక్ష్యమనేది ఉండాలని పేర్కొన్నారు. నిరంతరమూ లక్ష్య సాధన కోసం కృషి చేయాలని, అప్పుడే సమాజంలో వృద్ధిలోకి వస్తారన్నారని పేర్కొన్నారు. ప్లేస్‌మెంట్ ఇన్‌ఛార్జి నాగరాజు మాట్లాడుతూ ప్రస్తుత ఉద్యోగ పోటీ మనిషి మేధస్సుతో అని, ఎలాంటి మార్పు ఉండబోతుందో వివరించారు. మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ ఉన్నత లక్ష్యాలను సాధించడానికి కావాల్సిన అన్ని వసతులను కల్పిస్తున్నామని పేర్కొన్నారు. పోటీ ప్రపంచాన్ని గెలిచే సత్తా, వనరులు వినియోగించుకుని ఉన్నత స్థానాల్లో ఉండాలని ఆకాంక్షించారు. కరస్పాండెంట్ కందుల రాజేశ్వరీ విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ప్రేమ్ కుమార్ , వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ప్రసాద్, వివిధ విభాగాధిపతులు, కళాశాల కల్చరల్ క్లబ్ ఇన్‌ఛార్జి డాక్టర్ బి. వీర శంకర్ పాల్గొన్నారు.

సిఐని కలిసిన కాంగ్రెస్ యువనేత మధురెడ్డి

ప్రజాశక్తి - కడప : ఒకటవ పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన రామ కృష్ణని శనివారం కాంగ్రెస్ పార్టీ యువ నేత మధు రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాక పూల మొక్కలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ కడపలో శాంతి భద్రతలను పరిరక్షించాలని, యువత గంజాయి మత్తుకు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, వారిని సరైన దారిలో పెట్టాలని కోరారు. స్పందించిన సిఐ అరికట్టడానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ బిసి నాయకులు శ్రీనివాసులు, కులాయప్ప, క్రాంతి పాల్గొన్నారు.

సిఐని సన్మానిస్తున్న మధురెడ్డి, నాయకులు

న్యాయ వ్యవస్థపై నమ్మకాన్ని పెంచాలి

- హై కోర్టు జస్టిస్ రామకృష్ణ ప్రసాద్

ప్రజాశక్తి - కడప : అందరికి న్యాయం అందాలని, న్యాయ వ్యవస్థ పై ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలని హైకోర్టు జస్టిస్ జి.రామకృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం పోలీస్ పెరేడ్‌లోని మీటింగ్ సమా వేశంలో జిల్లా స్థాయి జుడిషియల్ అధికారుల కాన్ఫరెన్సుపై ఒక రోజు వర్క్ షాప్ నిర్వహించారు. కార్యక్రమానికి కలెక్టర్ శివశంకర్ లోతేటి, ఎస్‌పి హర్షవర్ధన్ రాజు, ముఖ్య అతిథిగా హై కోర్ట్ జస్టిస్ హాజరయ్యారు. ఈ సంద ర్భంగా హై కోర్ట్ జస్టిస్ మాట్లాడుతూ పోక్సో ఆక్ట్, డొమెస్టిక్ వైలెన్స్, నేగోషబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్, చైల్డ్ అబ్యూజింగ్ ఆక్ట్‌పై న్యాయవాదులు నిబద్ధతతో చట్టాలను అమలు చేయాలని సూచించారు. న్యాయ సేవను పొందడం ప్రతిఒక్కరీ హక్కని అన్నారు. చట్టానికి ఎవరూ అతీ తులు కారని, ఎలాంటి పక్షపాత ధోరణి లేకుండా న్యాయాన్నందించే స్వేచ్ఛ, రాజ్యాంగంలోని చట్టాలను కాపాడాల్సిన బాధ్యత న్యాయమూర్తులపై ఉందన్నారు.

సూపర్ సిక్స్ పథకాల అమలేదీ? : డిసిసి

ప్రజాశక్తి - కడప

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని డిసిసి అధ్యక్షులు ఎన్.డి.విజయ జ్యోతి అన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన వందరోజుల పాలన జనరంజగం అని చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలలో వృద్ధాప్య పింఛన్ తప్ప ఏది కూడా అమలు చేయలేదని వాపోయారు. అమరావతి విజయవాడ వరదల కారణంగా మునిగిపోయిన బాధితులను ఆదుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెందారని మండిపడ్డారు. తిరుమల తిరుపతి లడ్డు అంశాన్ని తెరపైకి తెచ్చి రాజకీయం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఇంత విపత్తు జరిగితే భారత ప్రధానమంత్రి పర్యటించక పోవడం విచారకరమన్నారు. సమావేశంలో ఎస్‌సిసెల్ జిల్లా మాజీ అధ్యక్షులు వెంకటరమణ, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుశీల్ కుమార్, మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్తార్, ప్రముఖ సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్, మాజీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షులు శ్యామలమ్మ పాల్గొన్నారు. **ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి..** 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్క యువత రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని విజయజ్యోతి పిలుపునిచ్చారు. రక్తదాన ప్రచార పోస్టర్లను ఆమె విడుదల చేశారు. సందర్భంగా మాట్లాడుతూ అక్టోబర్ 1న జాతీయ రక్తదాన దినోత్సవం సందర్భంగా ఆరోగ్యవంతులైన యువత తమ వంతుగా రక్తదానం చేసి మన కడప జిల్లాను రక్తదాతల జిల్లాగా మార్చాలని అన్నారు. కార్యక్రమంలో రక్తదాన ప్రచార సేవకుడు, ఇండియన్ రెడ్ క్రాస్ సీనియర్ సభ్యులు అబ్దుల్ రాయల్ కరీముల్లా, పిసిసి మాజీ కార్యదర్శి ఎస్.ఏ. సత్తార్, గంగయ్య, రఫీ, శ్యామలమ్మ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

ప్రజాశక్తి - చెన్నూరు

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని మండల అధ్యక్షులు చీర్ల సురేష్ యాదవ్ అన్నారు. శుక్రవారం స్వచ్ఛ సేవ కార్యక్రమంలో భాగంగా అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యత తీసు కోవాలని అన్నారు. ప్రతి ఇంటి ఆవరణంలో మొక్కలు పెంచి కల్పించి, తమ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం శర్మ, ఇఒపిఆర్‌డి సురేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి రామ సుబ్బారెడ్డి, శివ కుమార్ రెడ్డి, ఇంద్రుడి శివారెడ్డి పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర-2047ను విజయవంతం చేద్దాం

ప్రజాశక్తి - కడప అర్బన్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన గ్రామ సభలు సక్రమంగా నిర్వహించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన స్వర్ణాంధ్ర - 2047 దిశగా జిల్లా యంత్రాంగం కలిసికట్టుగా పనిచేసి విజయవంతం చేయాలని కడప ఎమ్మెల్యే మాధవి అధికారులకు పిలుపునిచ్చారు. శనివారం దేవుని కడప టూరిజం ఫంక్షన్ హాల్ ఎదుట గ్రామ సభ నిర్వహించారు. ప్రజలు వారి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా తక్షణమే వాటికి పరిష్కార మార్గాలు చూపేవిధంగా సంబంధిత వివిధ శాఖల అధికారులకు మౌఖిక ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నందన్, అదనపు కమిషనర్ చంద్రం, టిడిపి నాయకులు కృష్ణారెడ్డి, ఎద్దుల శంకర్, శ్రీధర్, రాజేష్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరిస్తాం : ఆర్ఎం

ప్రజాశక్తి - కడప అర్బన్

డయల్ యువర్ ఆర్ఎంకు వచ్చిన సమస్యలు పరిష్క రిస్తామని ఎపిఎస్‌ఆర్‌టిసి ఆర్ఎం గోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం డయల్ యువర్ ఆర్ఎంకు 8 సమస్యలు వచ్చాయి. వీటిని పరిశీలించిన ఆయన సంబంధిత విభాగాల వారికి పరిష్కార నిమి త్తం పంపించారు. ఈ సంద ర్భంగా ఆర్ఎం మాట్లాడుతూ డయల్ యువర్ ఆర్ఎం కార్యక్రమాన్ని ప్రజలు, ప్రయా ణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సాధ్యా సాధ్యాలను బట్టి బస్సు సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉద్యోగులు పాల్గొన్నారు.



ప్రజల సమస్యలు వింటున్న ఆర్ఎం

గురజాడ.. నవయుగానికి అడుగుజాడ

ప్రజాశక్తి - కడప అర్బన్

గురజాడ వెంకట అప్పారావు నవ యుగానికి అడుగుజాడ అని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు పేర్కొన్నారు. గురజాడ జయంతిని పురస్కరించుకుని కడప యుటిఎఫ్ భవన్‌లో గురజాడ జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురజాడ వెంకట అప్పారావు ఆధునిక మహిళ భారత దేశ చరిత్రను పునర్లిఖిస్తుందని పేర్కొన్నారు. మహిళలకు ఇవ్వాల్సి ప్రాధాన్యతను ఆనాడే తెలిపారన్నారు. సమాజంలోని సాంఘిక దురాచారాలను రూపు మాపడానికి నిరంతరం కృషి చేశారని, బాల్య వివాహాలు, సతీసహగమనం మొదలైన దురాచారాలు రూపు మాపడానికి ఆయన శాయశక్తుల కృషి చేశారని తెలిపారు. వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించి మహిళా చైతన్యం కోసం పాటుపడేవారన్నారు. ఆధునిక తెలుగు భాషా వ్యాప్తి కోసం గిడుగు రామ్మూర్తి పంతులుతో కలిసి ఆనాటి ప్రాచీన భాషా పండితులతో పోరాడారని తెలిపారు. గురజాడ రాసిన కన్యాశుల్కం నాటకం ఆనాటి సాంఘిక సామాజిక పరిస్థితులకు అద్దం పట్టే విధంగా ఉందని, దిద్దుబాటు కథానిక,పూర్ణమ్మ ,కన్యక మొదలైన గేయాల ద్వారా మహిళల్లో చైతన్యం తీసుకురావడానికి ఎంతో కృషి చేశారని చెప్పారు. గురజాడ రాసిన దేశభక్తి గేయం ఆనాటి ప్రజల్లో స్వాతంత్ర్య కాంక్షను రగిలించే విధంగా ఉందని పేర్కొన్నారు. మూఢ విశ్వాసాలపై, సాంఘిక దురాచారాలపై కత్తి కట్టిన సమరయోధుడన్నారు. ప్రతి ఒక్కరూ గురజాడ అడుగుజాడల్లో నడిచి సమాజ పురోభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ట్రెజరర్ నరసింహారావు, జిల్లా కార్యదర్శి సివిరమణ, ఆడిట్ కమిటీ కన్వీనర్ ప్రభాకర్, నాయకులు బత్తుల చంద్రశేఖర్,ఎస్ వెంకటరమణ,జి వెంకటసుబ్బయ్య, కిరణ్ బాబు పాల్గొన్నారు.

గురజాడ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న యుటిఎఫ్ నాయకులు

గురజాడ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న జెవివి నాయకులు

గురజాడ నేర్పిన దేశభక్తి : జెవివి

ఆర్థికాభివృద్ధి దిశగా నడిపించి సమాజాన్ని నిజమైన ప్రజాస్వామ్యం వైపుగా మళ్ళించేదే గురజాడ దృష్టిలో నిజమైన దేశభక్తి అని జన విజ్ఞాన వేదిక కడప జిల్లా అధ్యక్షులు సమీర్ బాష తెలిపారు. శనివారం గురజాడ జయంతిని పురస్కరించుకుని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, 11వ పటాలం, భాకరాపేటలో గురజాడ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రార్థన సమయంలో గురజాడ రాసిన 'దేశమును ప్రేమించుమన్నా' అనే దేశభక్తి గేయాన్ని విద్యార్థుల చేత ఆలపింప చేశారు. హెచ్‌ఎం నాగమణిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవిశంకర్, రమణయ్య, పోతులూరయ్య గురజాడ వెంకట అప్పారావు సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. హెచ్‌ఎం నాగముని రెడ్డి మాట్లాడుతూ గురజాడ తన రచనల ద్వారా సమాజంలోని సాంఘిక దురాచారాలను రూపుమాపడానికి విశిష్ట కృషి చేసిన గొప్ప హేతువాది అని తెలిపారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు సమీర్ బాష, తెలుగు పండితులు నరసింహులు మాట్లాడుతూ గురజాడ అప్పారావు రచించిన కన్యాశుల్కం నాటకం అత్యంత అద్భుతమని, తెలుగు సాహిత్యంలో వాడుక భాష ఒరవడికి కృషి చేసిన వారిలో ముఖ్యుడని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుజాత, మాధవి లత, రాజమ్మ, పరమేశ్వరి, రాజేష్, హేమంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

సమాజ వాస్తవ చిత్రణే 'కన్యాశుల్కం'

నాటి సమాజంలో ఉన్న అనేక సమస్యల వాస్తవ రూపమే గురజాడ వారి కన్యాశుల్కమని, నాటకంలో సంఘంలో ఉన్న దురాచారాలను తూర్పారాపట్టారని జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి అన్నారు. గురజాడ అప్పారావు 162 వ జయంతిని కడప ప్రభుత్వ పురుషుల కళాశాలలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి రవీంద్రనాథ్ అధ్యక్షతన వహించారు. ప్రిన్సిపల్ రవీంద్రనాథ్ మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తితో కలిసి వ్యవహారిక భాషోద్యమానికి గురజాడ చేసిన కృషి ప్రశంసనీయమన్నారు. వైస్ ప్రిన్సిపల్ మేరు రమేష్, తెలుగు శాఖ అధ్యక్షులు టి.హజరతయ్య, రచయిత డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచార్యులు గురజాడ చేసిన సాహిత్య కృషిని కొనియాడారు. కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు డాక్టర్ పొదిలి నాగరాజు, డాక్టర్ ఎల్. రాజీవ్ బాబు, విభాగాల అధ్యాపకులు సత్యనారాయణ రెడ్డి, ఆదినా రాయణ,గిడ్డయ్య, రాజశేఖర్ రెడ్డి,సురేష్, నీలయ్య, మనోహర రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

వేంపల్లె :నవ్య కవిత్వానికి వేగు చుక్కలాంటి వాడు గురజాడ అప్పారావు అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చెరసాల యోగాంజనేయులు పేర్కొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం తెలుగుశాఖ ఆధ్వర్యంలో గురజాడ జయంతిని ఘనంగా నిర్వహించారు. గురజాడ చిత్ర పటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నేడు ఆధునిక భారత దేశం ఎదుర్కొంటున్న సమకాలిక, సామాజిక సమ స్యలకు గురజాడ అప్పా రావు గతంలోనే గమనించి అనేక సమస్యలకు పరి ష్కారం చూపిన దార్శ నికుడు అని కొనియాడారు. తెలుగు అధ్యాప కురాలు నాగలక్ష్మి మాట్లాడుతూ గురజాడ మహిళాభ్యుదయానికి కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త అని ప్రశంసించారు. కార్యక్రమంలో కళాశాల లైబ్రేరి యన్ మాధవరావు, ఫిజికల్ డైరెక్టర్ తేజేంద్ర, అధ్యాపకులు వినోద్, రేష్మా, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..

గురజాడ అప్పారావు అడుగు జాడలు సమాజ ప్రగతికి మైలు రాళ్లని పిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ తులసిరెడ్డి అన్నారు. శనివారం గురజాడ 162వ జయంతి సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురజాడ చిత్ర పటానికి తులసిరెడ్డి ఘనంగా నివాళ్ళుర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురజాడ అప్పారావు నవయుగ వైతాళికుడని, ఆయన అడుగు జాడలు అందరికీ ఆదర్శనీ యమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుబ్రమణ్యం, రామకృష్ణ, బాబు, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, వేమా రాజా, బాలం సుబ్బరాయుడు, ఐచర్ రమణ, నాగరాజు, వినయ్, వెంకటేశు, మహబూబ్ బాషా పాల్గొన్నారు. **వీరపునాయునిపల్లె..** మండలంలోని పాయసంపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురజాడ అప్పారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ పాఠశాలలో జన విజ్ఞాన వేదిక నాయకులు బేరి మోహన్, సుజన్‌కుమార్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఏర్పాటు చేశారు. గురజాడ నవయుగ వైతాళికుడు, గొప్ప సంఘ సంస్కర్త అని ప్రధానోపాధ్యాయుడు మురళీ కృష్ణ తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణకిషోర్, సోమా మల్లికార్జునరెడ్డి, మస్తాన్, రాజశేఖర్, ఆదినారాయణ, సుజాతమ్మ, జయరాణెమ్మ, సుబ్బన్న పాల్గొన్నారు.

గురజాడ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న ప్రిన్సిపల్, అధ్యాపకులు

అపరిచితుల చేతిలో మోసపోవద్దు

ప్రజాశక్తి - కడప అర్బన్ : ప్రజలు బ్యాంకు సేవలను వినియో గించుకోవడంతో పాటు, అపరిచితుల చేతిలో మోసపోవద్దని షిఫ్ యాక్సెస్ ప్రయివేట్ లిమిటెడ్ మేనేజర్ కె.పాలకొండయ్య పేర్కొన్నారు. శనివారం వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో బ్యాంకు ఖాతాదారులకు విద్య, అవగా హన కార్యక్రమం నిర్వహించారు. ఆర్‌బిఐ ఆదేశాల మేరకు షిఫ్ యాక్సెస్ ప్రయివేట్ లిమిటెడ్ రీజినల్ మేనేజర్ నవీన్ కుమార్, ఏరియా మేనేజర్ ధనుంజయన్ సూచన మేరకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మేనేజర్ పాలకొండయ్య, క్లస్టర్ మేనేజర్ పవన్ కుమార్, కలెక్షన్ మానిటర్ మెల్విన్ మాట్లాడుతూ ఖాతాల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. సామాజిక భద్రత పథకాలు కూడా వర్తిస్తాయని చెప్పారు. సులభతరంగా ఖాతాలను వినియోగించుకునేందుకు ఆన్‌లైన్ సేవలను అందుబాటులో ఉంచారన్నారు. ఫేక్ మెసేజెస్, అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, ఒటిపిల పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. కార్యక్రమంలో ఖాతాదారులు, షిఫ్ యాక్సెస్ ప్రయివేట్ లిమిటెడ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పాలకొండయ్య

'ఏంజెల్స్ సేవింగ్స్'పై అవగాహన

ప్రజాశక్తి - కడప

ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన కెనరా బ్యాంక్ రీజనల్ హెడ్ మురళీమోహన్ ఆధ్వ ర్యంలో శనివారం కెనరా బ్యాంక్ మహిళల కోసం ప్రారంభించిన కెనరా ఏంజెల్స్ సేవింగ్స్ అకౌ ంట్‌పై అవగాహన కోసం బ్యాంక్ మహిళా సిబ్బంది కడప నగరం 7 రోడ్ల సర్కిల్ నుంచి కోటిరెడ్డి సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ద్వారా కెనరా ఏంజెల్ సేవింగ్స్ అకౌంట్స్ గురించి ప్రజలకు తెలి యజేశారు. ఖాతాను 18 సంవత్సరాల నుండి 70 ఏళ్ల వరకు వయస్సు ఉన్న మహిళలు ప్రారంభించవచ్చని కెనరా బ్యాంక్ రీజినల్ హెడ్ ఈ సందర్భంగా తెలిపారు. ఖాతా ఓపెన్ చేసిన మహిళలకు కేన్సర్ కేర్, ప్రమాద బీమా ఉచితంగా బ్యాంకు అందజేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో డివిజనల్ మేనేజర్లు రమేష్, షఫీక్, విలియం కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ఏంజెల్స్ సేవింగ్స్‌పై అవగాహన కల్పిస్తున్న కెనరాబ్యాంకు సిబ్బంది

డిజిపి చేతుల మీదుగా అవార్డు స్వీకరణ

ప్రజాశక్తి - కడప అర్బన్

ఎపిఎస్‌ఆర్‌టిసి ఉద్యోగుల పొదుపు పరపతి సంఘంలో 29 మందికి సభ్యత్వం ఇప్పించి రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిన కడప డిపో కండక్టర్, సిసిఎస్ డెలిగేట్ సగినాల శ్రీనివాస్ డిజిపి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. రెండవసారి అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందని చెప్పారు.

అవార్డు అందుకుంటున్న శ్రీనివాస్

ఇసుకేదీ!

ప్రజా'దృష్టి'

ఉమ్మడి జిల్లాను ఇసుక కొరత వేధిస్తోంది. ఫలితంగా తెలుగుగంగ ప్రాజెక్టు కాల్వల బ్రిడ్జి పనుల దగ్గర నుంచి ఇతర సాగునీటి ప్రాజెక్టుల పనులు ఆగిపోవడం ఆందోళన కలిగిస్తోంది. 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో ఎన్‌డిఎ కూటమి నాయకత్వం ఎంతో ఆర్భాటంగా ఉచితంగా ఇసుక ఇస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆచరణలో ఐదు రకాల పన్నులతో కలిపి వైసిపి హయాం తరహాలో వసూలు చేస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీకి ఆచరణకు పొంతన లేవడం ఎన్‌డిఎ ప్రభుత్వ మోసపూరిత వైఖరిని తేటతెల్లం చేసింది. ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో ఉచితంగా ఇసుక సరఫరా చేస్తామన్న హామీని అమలు చేసి నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉంది. జిల్లాలో నెలకొన్న తీవ్ర ఇసుక కొరత నేపథ్యంలో అభివృద్ధి పనులు నేలచూపులు చూస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. టిప్పర్ ఇసుక నిమిత్తం రూ.20 వేల నుంచి 28 వేల వరకు ముట్టజెప్పాల్సి వస్తోందనే వాదన వినిపిస్తోంది. కర్నాటక రాష్ట్రంలోని తదితర ప్రాంతాల నుంచి అన్నమయ్య జిల్లాలోకి ఇసుక అక్రమార్కులు ప్రభుత్వ నిర్దేశిత ధరకు తక్కువగా రూ.రెండు వేల నుంచి రూ.మూడు వేలకు తరలించి భారీగా సొమ్ము చేసుకోవడం గమనార్హం. కడప జిల్లాలో ఇసుక అక్రమ తరలింపులో అధికార పార్టీ నేతలు చేతివాటం బాహాటంగానే ప్రదర్శిస్తున్నారు. రాష్ట్ర నాయకత్వం ఇసుక అక్రమ రవాణాకు పాల్పడొద్దని చెబుతూనే, ఇసుకాసురులకు గ్రీన్‌సిగ్నల్ ఇస్తోంది. ఫలితంగా జిల్లాలో అక్రమ మైనింగ్ హద్దూపద్దూ లేకుండా సాగుతోంది. కడప జిల్లా నుంచి ఇతర రాష్ట్రాలకు యథేచ్ఛగా తరలిపోతోంది. కడప జిల్లాలో రైల్వేకొండాపురంలో రెండు రీచ్‌లు, అన్నమయ్య జిల్లాలోని రాజంపేట మండల పరిధిలోని ఆర్.బుడుగుంటపల్లి ఇసుక రీచ్‌లను మాత్రమే ఏర్పాటు చేశారు. ఇటీవల విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబు అట్టహాసంగా ఎపి శాండ్ పోర్టల్‌ను ప్రారంభించారు. జిల్లాలో కూడా మాత్రమే ఆన్‌లైన్ బుకింగ్ సదుపాయాన్ని కల్పించారు. ఎపి శాండ్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో ఇసుక లబ్ధిదారులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. అనంతరం లబ్ధిదారులకు ఇసుకను సరఫరా చేయడానికి కసరత్తు జరుగుతోంది. కడప జిల్లాలో ఒకవైపు ఆన్‌లైన్ పోర్టల్‌లో సాంకేతిక సమస్యలు నెలకొనడం, మరోవైపు తాజాగా ఆన్‌లైన్ సర్వర్ సమస్య నెలకొనడంతో లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేస్తోంది. ప్రభుత్వం సాంకేతిక సమస్యలను పరిష్కరించడంతోపాటు, సామాన్య ప్రజానీకానికైనా కనీసం ఉచితంగా ఇసుకను సరఫరా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

- ప్రజాశక్తి - కడప ప్రతినిధి

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న సివి దస్తగిరి

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

ప్రజాశక్తి - ముద్దనూరు

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎంఇఒ సుబ్బారావు, సివి దస్తగిరి విద్యార్థులకు సూచించారు. స్కూల్ ఆఫ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ప్రధానోపాధ్యాయులు రాజబాబు అధ్యక్షతన మండల స్థాయి క్రీడా ఎంపికలు నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా సివి దస్తగిరి, ఎంఇఒ సుబ్బారావు క్రీడలను ప్రారంభించారు. మండలంలోని విద్యార్థులు దాదాపు 200 మంది పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల వ్యాయామ ఉపాధ్యాయ కో-ఆర్డినేటర్ మాధవరెడ్డి, పీడీలు ఇజ్రాయెల్, దేవిక, వ్యాయామ ఉపాధ్యాయులు ఇంద్ర, రాజ్‌కుమార్, నరేష్, ప్రొద్దుటూరు రాయలసీమ ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజ్ ట్రైనింగ్ పీఈటీలు గురు నరేంద్ర నాయుడు, మురళి, నాగేంద్ర, శివ నాగరాజు, ఫరూక్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పట్టణ ఎస్ఐ సుబ్బారావు

మత్తు రహిత సమాజానికి కృషి చేయాలి

ప్రజాశక్తి - మైదుకూరు

మత్తు రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మైదుకూరు పట్టణ ఎస్ఐ సుబ్బారావు అన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సును నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పట్టణ ఎస్ఐ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చెయ్యిచెయ్యి కలిపి మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రిటైర్డ్ ఉపాధ్యాయుడు భాషా హుస్సేన్ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిసైన వారు ఆరోగ్య, ఆర్థిక సమస్యలతోపాటు సమాజంలో గుర్తింపు, గౌరవాన్ని కోల్పోతారన్నారు. మత్తు పదార్థాల వల్ల జరిగే అనర్థాలను పాట రూపంలో వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామమోహన్, అమ్మ సేవా సమితి అధ్యక్షులు వాగ్గారం శివశంకర్, సుశీలమ్మ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ఇమ్మడిశెట్టి సతీష్‌బాబు, ఉపాధ్యాయులు సూర్యనారాయణరెడ్డి, మీసాల మునెయ్య పాల్గొన్నారు.

శుభ్రం చేయిస్తున్న కమిషనర్ రఘునాథరెడ్డి

పరిశుభ్రత ఆరోగ్యానికి మూలం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, అదే ఆరోగ్యానికి మూలమని మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి తెలిపారు. స్వచ్ఛతా హీ సేవా-2024లో భాగంగా శనివారం స్థానిక గాంధీ పార్కును శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పిల్లలకు కూడా శుభ్రత గురించి నేర్పించాలని సూచించారు. స్థానిక శంకర్రావు వీధిలోని కాలువ పూడికను తీయించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ నూర్‌బాషా, ఎఇ సాయికృష్ణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిడిపిఒ శ్రీలత

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి - సింహాద్రిపురం

పౌష్టికాహారంతోనే పుట్టబోయే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యమని పులివెందుల ఐసిడిఎస్ సిడిపిఒ శ్రీలత పేర్కొన్నారు. శనివారం మండలంలోని కోరుకుంటపల్లెలో పోషణ మాహ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఒ మాట్లాడుతూ గర్భిణీలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. చిరుధాన్యాలు బాగా తీసుకుంటే పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యకరంగా ఉంటారని పేర్కొన్నారు. వివిధ ఆహార పదార్థాలను ఏ విధంగా తయారుచేసుకోవాలో తల్లులతో కాంప్లిమెంటరీ ఫుడ్ చేయించి వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ వసంత, హెల్త్ సూపర్‌వైజర్ రాధ, హెల్త్ సిహెచ్‌ఒ ఓబులెసు, అంగన్‌వాడీ కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

కో-ఆప్షన్ మాజీ సభ్యులు షరీఫ్ మృతికి నివాళులు

ప్రజాశక్తి-ఖాజీపేట

మండలం పరిషత్ కో-ఆప్షన్ మాజీ సభ్యులు కొత్తపల్లె మహబూబ్ షరీఫ్(82) శనివారం ఉదయం అకస్మికంగా మృతి చెందారు. ఆయన మృతి చెందడం పట్ల పలువురు నివాళులు అర్పించారు. మాజీ మంత్రి డియల్ రవీంద్రారెడ్డి షరీఫ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. షరీఫ్ మృతి పట్ల డీఎల్ విచారం వ్యక్తం చేశారు.

వీధి దీపాలు లేక.. ఇక్కట్లు తొలగక

బంగ్లా వద్ద వీధి దీపానికి నోచుకోని స్తంభం

ప్రజాశక్తి - ఖాజీపేట

మండల పరిధిలోని పుల్లూరు పంచాయతీలోని ఆయా గ్రామాల్లో వీధి దీపాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానిక అంబేద్కర్ కూడలి ప్రాంతంలో పలుచోట్ల వీధి దీపాలు కరువయ్యాయి. రాత్రివేళల్లో అంధకారంలో ఉండాల్సి వస్తుందని, విష పురుగుల బెడద అధికంగా ఉందని స్థానికులు వాపోతున్నారు. వీధి దీపాలు అమర్చాలని పలుమార్లు పంచాయతీ కార్యదర్శికి విన్నవించినా స్పందనలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో దీపాలు మరమ్మతు గురయ్యాయిని, మార్పు చేయాలని కోరుతున్నా పట్టిం చుకో వడంలేదని ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ప్రతి ఏటా పంచాయతీకి సకా లంలో పన్నులు చెల్లిస్తున్నా.. పంచాయితీ అధికారులు మాత్రం సమస్యలపై దృష్టి సారించడం లేదని పేర్కొంటున్నారు. ప్రభుత్వాలు మారినా సమస్యలు తీర్చే నాధుడే కరువయ్యారని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారుల స్పందించి వీధి దీపాలు అమర్చి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రజల మనోభావాలు దెబ్బతీయడం తగదు : ఎమ్మెల్సీ

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ముఖ్యమంత్రి చంద్రబాబు బాధ్యతగల స్థాయిలో ఉండి కోట్ల మంది ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డూ (ప్రసాదం)పై ఇలా తప్పుడు ప్రచారం చేయడం తగదని ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డి తీవ్రంగా ఖండించారు. స్థానిక రామసుబ్బారెడ్డి కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా తిరుమల వెంకటేశ్వర స్వామిపై ఉన్న భక్తుల నమ్మకం, విశ్వాసంపై దెబ్బతీసేలా మాట్లాడడం చాలా బాధాకరమన్నారు. లడ్డుపై చేసిన వ్యాఖ్యలను వైసిపి తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కొన్ని పత్రికలు పెద్ద శీర్షికలు పెట్టి చదవలేని భాషలో రాయడం తగదన్నారు. రాజకీయాలు చేసేట ప్పుడు రాజకీయంగానే ఎదుర్కోవాలే తప్ప దేవుని ప్రసాదంపై తప్పుడు ప్రచారం చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఇది వైసిపిపై తప్పుడు ప్రచారం కాదని కోట్ల మంది వెంకటేశ్వర స్వామి భక్తులకు లడ్డుపై ఉన్న నమ్మకం దెబ్బతీసేలా ఉందన్నారు. టిటిడిలోకి నెయ్యి రావాలంటే ఖచ్చితంగా నాణ్యత ఉంటేనే సర్టిఫికెట్ ఇచ్చి ట్యాంకర్‌తో పాటు సంబంధిత అధికారి వచ్చి దించి వెళతారని తెలిపారు. ఇది మత ప్రచారం తప్ప మరొకటి కాదన్నారు. ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ నాయకులు రాజకీయ లబ్ధి కోసం జగన్‌పై బురదజల్లే కార్యక్రమం తప్ప మరొకటి కాదన్నారు. రాష్ట్రం అప్పుల్లో ఉందనే విషయం ఎన్నికల ప్రచారంతో తెలియదా అని పిఆర్ ప్రశ్నించారు. లేక తెలిసి కూడా ప్రజలను మభ్యపెట్టి ఓటు వేయించుకునేందుకు చెప్పావా అని నిలదీశారు. సంపద సృష్టించి సంక్షేమం అందిస్తామన్న వారు ప్రస్తుతం రాష్ట్రంలో సంపద సృష్టి లేదన్నారు. సమావేశంలో పొన్నపురెడ్డి గిరిధర్‌రెడ్డి, విశ్వనాథరెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి

విద్యార్థులను అభినందిస్తున్న బీరం సుబ్బారెడ్డి

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు 'బీరం' విద్యార్థులు

ప్రజాశక్తి - ఖాజీపేట

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు బీరం పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. మైదుకూరులో ఎస్.జి.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జిల్లాస్థాయి త్రోబాల్ అండర్-19 క్రీడల విభాగంలో బీరం శ్రీధర్‌రెడ్డి విద్యార్థులు ఎ.దినకర్ (ఇంటర్ ఫస్ట్ ఇయర్), సి.గంగిరెడ్డి (ఇంటర్ ఫస్టియర్), కె.శ్రీకాంత్ (పదవ తరగతి), వాలీబాల్ అండర్- 19 విభాగంలో.. ఆర్.జె.మధు హాసిని (పదవ తరగతి), బి.ప్రమోద్ (ఇంటర్ ఫస్టియర్) విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైనట్లు పాఠశాల యాజమాన్యం పేర్కొంది. ఈ సందర్భంగా బీరం విద్యాసంస్థల అధినేత బీరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ విజయాని కన్నా దానికోసం చేసే ప్రయత్నం గొప్పదని తమ పాఠశాల విద్యార్థులు నిరూపించారన్నారు. బీరం విద్యార్థులు రాష్ట్రస్థాయిలో కూడా గెలిచి జాతీయ స్థాయి క్రీడలకు ఎంపిక కావాలని ఆయన ఆకాంక్షించారు. గెలుపొందిన విద్యార్థులను అభినం దించారు. కార్యక్రమంలో బీరం విద్యాసంస్థల డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్, పాఠశాల ప్రిన్సిపల్ శ్వేత, కళాశాల ప్రిన్సిపల్ హేమ్‌చందర్, పిఇటిలు పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయి

వేంపల్లె : క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి, జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆటస్థలంలో కడప హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల నుండి జరుగుతున్న 38వ రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ సబ్ జూనియర్ బాలికల, బాలుర క్రీడా ముగింపు పోటీల్లో శనివారం తులసిరెడ్డి, రవికుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రతిభ చూపి విజేతగా నిలిచిన జట్లుకు మెమొంటోలు, నగదును అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలో గుర్తింపు రావాలంటే క్రీడల్లో ప్రతిభ చూపాలన్నారు. చదువుకు ఎంత ప్రాధాన్యతనిస్తారో అంతే ప్రాధాన్యతను క్రీడలకు ఇవ్వాలని కోరారు. గ్రామీణ ప్రాంతమైన వేంపల్లెలో రాష్ట్రస్థాయిలో హ్యాండ్ బాల్ పోటీలు జరగడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలోని ఆయా జిల్లాల నుండి విద్యార్థులు రావడంతో ఆటస్థలంకు వన్నె వచ్చిందని తెలిపారు. పోటీలు జరిగేందుకు సహకరించిన దాతలకు ఆర్గనైజేషన్ సెక్రటరీ రాజశేఖర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం క్రీడా రంగంలో విద్యార్థులను ప్రోత్సహించిన తల్లిదండ్రులను కూడా సన్మానించారు. కార్యక్రమంలో హ్యాండ్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనువాసులు, రాష్ట్ర ఒలంపిక్ సభ్యులు రామాంజనేయులు, రెఫరీ బోర్డు సభ్యులు సురేష్, టెక్నికల్ కమిటీ చంద్రశేఖర్‌రావు, కడప జిల్లా హ్యాండ్‌బాల్ సెక్రటరీ లక్ష్మణ్, బాలుర, బాలికల పాఠశాలల హెచ్‌ఎంలు శివమునెమ్మ, నారాయణమ్మ, టోర్నమెంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీలు రాజశేఖర్, జయప్రద, ఫాన్సీస్ రవికుమార్, ఉపాధ్యాయులు, దాతలు పాల్గొన్నారు.

విజేతలకు మెమొంటో అందజేస్తున్న తులసిరెడ్డి, రవికుమార్‌రెడ్డి

అనాథలకు దుస్తులు పంపిణీ చేస్తున్న భద్రారెడ్డి

అనాథలకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి - ముద్దనూరు

స్థానిక భూమా మెడికల్ స్టోర్ ఆధ్వర్యంలో తిమ్మాపురం గ్రామానికి చెందిన భూమా భద్రారెడ్డి శనివారం కోడిగాండ్లపల్లె సమీపంలో ఉన్న ఏసు కరుణాలయం అనాథాశ్రమంలోని మానసిక వికలాంగులకు వంద టీ షర్ట్సు, ప్యాంట్లు, పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. లక్ష్మీ నరసయ్య, మోహన్, నాగయ్య, ఆశ్రమ నిర్వాహకులు పాస్టర్ ఇమ్మాని యేలు పాల్గొన్నారు.

దోమకాటుకు గురికాకుండా జాగ్రత్తలు

ప్రజాశక్తి - వేంపల్లె

దోమకాటుకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్ధయ్య చెప్పారు. శనివారం తాళ్ళపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ముత్తుకూరు గ్రామంలో ఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించారు. నీటి నిల్వలు ఉన్న ప్రాంతంలో అబేట్ పిచికారి చేశారు. మలేరియా, డెంగీ వ్యాధులపై అవగాహన కల్పించారు. సర్పంచ్ గంగులయ్య, ఎంఎల్‌హెచ్‌పి మాలతి, ఆరోగ్య కార్యకర్తలు సోమ లింగారెడ్డి, లక్ష్మీదేవి, ఆశా కార్యకర్త సరస్వతి పాల్గొన్నారు.

బోధనా సామగ్రి వితరణ అభినందనీయం

చాపాడు : ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి బోధనా సామగ్రి, సైన్స్ ప్రయోగాల పరికరాలు వితరణ చేయడం అభినందనీయమని ఎంఇఒ రవిశంకర్ తెలిపారు. మండలంలోని నక్కలదిన్నె ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం బాపట్ల జిల్లా వీరన్నపాలెంకు చెందిన ప్రవాసాంధ్రుడు డాక్టర్ గోరంట్ల వాసుబాబు బోధనా సామగ్రి, సైన్సు ప్రయోగశాలకు అవసరమైన పరికరాలు అందించారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ వాసుబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటివరకు ఆయన 250 పాఠశాలలకు సహకరించడం గొప్ప విషయమన్నారు. నక్కల దిన్నె పాఠశాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్న ఉపాధ్యాయులు శోభన్‌బాబును అభినందించారు. కార్యక్రమంలో ఎంఇఒ-2 వంశీకృష్ణ, ఉపాధ్యాయ సంఘ నాయకులు శ్యామ సుందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పంచాయతీ నిధుల అవినీతిపై విచారణ

వేంపల్లె : వేంపల్లె మేజర్ పంచాయతీలో నిధుల అవినీతిపై అధికారులు విచారణ చేపట్టారు. కలెక్టర్ ఆదేశాలు మేరకు శనివారం అయిదుమంది కమిటీ సభ్యులతో పంచాయతీ కార్యాలయంలో విచారణ చేశారు. ఈ సందర్భంగా 2016, 2017-18 ఏడాదికి సంబంధించి అప్పటి పంచాయతీ ఇఓ కోట్ల రూపాయల నిధులను గోల్‌మాల్ చేశాడని ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి కలెక్టర్ ఫిర్యాదు చేశారు. ఆ మేరకు జమ్మలమడుగు డిఎల్‌పిఒ విజయ్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ కార్య దర్శులు మాధవరెడ్డి, బషీర్, శ్రీనువాసులు, అధి కారులు రికార్డులను పరిశీలించారు. అప్పటి ఇఒ నాగ భూషణంరెడ్డితో నిధులపై అధికారులు చర్చించారు. పూర్తిస్థాయి విచారణ చేసి నివేదికలను కలెక్టర్‌కు ఇవ్వనున్నట్లు అధి కారులు తెలిపారు.

చర్చిస్తున్న జమ్మలమడుగు డిఎల్‌పిఒ విజయ్‌భాస్కర్‌రెడ్డి

మెప్మా బజార్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఎన్.వరదరాజులరెడ్డి

మహిళల ఆర్థిక స్వావలంబనే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

మహిళల ఆర్థిక స్వావలంబనే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే ఎన్.వరదరాజులరెడ్డి అన్నారు. స్థానిక పుట్టపర్తి సర్కిల్‌లో శనివారం మెప్మా పట్టణ మార్కెట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి మహిళ కష్టపడి సొంతంగా వస్తువులు తయారు చేసి అమ్మడం వల్ల వారు ఆర్థికంగా పురోభివృద్ధి సాధించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ మార్కెట్‌లో 40 స్టాల్స్ ఏర్పాటు చేశామన్నారు. ప్లాస్టిక్ వస్తువులు, మట్టికుండలు, వంటపాత్రలు, వైర్ బుట్టలు, పచ్చళ్ళు, తినుబండారాలు, నైటీలు, దోమతెరలు, అగర్‌బత్తీలు తదితర ఇంటికి, వంటకు ఉపయోగించే వస్తువులు అమ్మకం జరుగుతోందన్నారు. ప్రజలు కూడా వీటిని ఆదరించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, ఇవి సుధాకర్‌రెడ్డి, కౌన్సిలర్ మురళీధర్‌రెడ్డి, కమాల్‌బాషా, సిఎంఎం కెజియాజాస్మిన్, సిఒ రమణారెడ్డి పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం మంచి పాలన అందిస్తోందని ఎమ్మెల్యే నంద్యాల వరదారాజుల రెడ్డి అన్నారు. ఇది మంచి ప్రభుత్వం 2వ రోజు కార్యక్రమం సోములవారిపల్లె పంచాయతీ పరిధిలోని ఈశ్వర్‌రెడ్డి నగర్‌లో శనివారం ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 100 రోజుల ఎన్‌డిఎ పాలనలో సీఎం చంద్రబాబు అనేక సంక్షేమ పథకాలతో ప్రజల చేత ఇది మంచి ప్రభుత్వం అని అనిపించుకుంటుందన్నారు. సోములవారిపల్లె పంచాయతీని పూర్తిగా అభివృద్ధి చేస్తామన్నారు. రోడ్లు, కాలువల నిర్మాణానికి రూ.కోటి మంజూరు చేస్తున్నట్లు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్లు ఆసం రఘురామిరెడ్డి, వియస్ ముక్తియార్, టిడిపి మండల కన్వీనర్ బోడేల బాబులరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్‌రెడ్డి, కోనేటి కృష్ణప్రదీప్‌రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

సింహాద్రిపురం : టిడిపి హయాంలోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని పులివెందుల నియోజవర్గ పార్టీ సీనియర్ నాయకుడు అజ్జుగుట్ట రఘునాథ్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని గురజాలలో ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణమూర్తి, ఈవోపిఆర్‌డి పద్మనాభరెడ్డి, పార్టీ నాయకులు వాసుదేవరెడ్డి, రామచంద్రారెడ్డి, మురళీమోహన్, ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు.

ముద్దనూరు : రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి భూపేష్ సుబ్బరామిరెడ్డి అన్నారు. మండలంలోని యామవరం గ్రామంలో శనివారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా భూపేష్, మాజీ ఎంపిటిసి ఒంటికొమ్ము మురళీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజావేదిక నిర్వహించారు. భూపేష్ మాట్లాడుతూ ప్రభుత్వం వంద రోజుల పాలనలో చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ చంద్రమౌళీశ్వర్, తహశీల్దార్ రామకుమారి, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిటి వరదకిషోర్ రెడ్డి, ఈఓపిఆర్డీ వీర భద్రుడు, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, కూటమి నాయకులు చింతా శివరామిరెడ్డి, తుమ్మలూరు రంగారెడ్డి, రామకృష్ణారెడ్డి, నాగిరెడ్డి, మహేశ్వరరెడ్డి, బాబా అమీర్ పాల్గొన్నారు.

చాపాడు : ప్రజలు కోరుకున్న పాలనకు 100 రోజులు పూర్తయ్యాయని టిడిపి నాయకులు సానా ప్రభాకర్‌రెడ్డి, గుత్తి వీర నారాయణ, రామ సుబ్బారెడ్డి తెలిపారు. శనివారం మండల పరిధిలోని నాగులపల్లె, బద్రిపల్లె, కుచ్చుపాప గ్రామాల్లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా నిర్వహించిన కార్యక్రమాల్లో అధికారులు, టిడిపి నాయకులు పాల్గొ న్నారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ రాధాకృష్ణవేణి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాజ్య లక్ష్మి, సుబ్బరత్నమ్మ, టిడిపి నాయకులు నారాయణరెడ్డి, ఈశ్వరయ్య, కిషోర్, పంచాయతీ కార్యదర్శులు, విఆర్‌ఒలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బద్రిపల్లిలో కరపత్రాలను అందిస్తున్న నాయకులు, అధికారులు

వేముల : రాష్ట్రంలో వంద రోజుల ముందు వరకు సాగిన రాక్షస పాలనను అంతమొందించి చంద్రబాబు ఆధ్వర్యంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా.. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి పాటుపడుతోందని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథిరెడ్డి తెలిపారు. దుగ్గన్నగారిపల్లి, పెద్దజుటూరు, చింతలజుటూరు గ్రామాల్లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో బీరం శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రాజగోపాల్ రెడ్డి, గంగాధర్‌రెడ్డి, వసంతరెడ్డి, గుండ్లపల్లి గంగిరెడ్డి, పంచాయతీ సెక్రెటరీ గుర్రప్ప, వీఆర్వో సునీల్, సచివాలయ సిబ్బంది. ప్రజలు పాల్గొన్నారు.

కల్తీ నెయ్యిపై సమగ్ర విచారణ చేపట్టాలి

ప్రజాశక్తి - వేంపల్లె

తిరుమల లడ్డూలో కలుపుతున్న కల్తీ నెయ్యిపై సమగ్ర విచారణ జరిపి ప్రమేయం ఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పివిఎస్ వి.ప్రసాదరావు డిమాండ్ చేశారు. శనివారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కల్తీ నెయ్యి వాడడం చాలా దారుణ మన్నారు. లడ్డూ తయారిలో కల్తీ నెయ్యి వాడినట్లు బహిర్గతం చేయడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. సమావేశంలో మురళీధర్ రావు, సుధాకర్ శర్మ, ప్రసాద్ శర్మ, శేషగిరిరావు, భాస్కరరావు పాల్గొన్నారు.

చాపాడు : తిరుమల లడ్డూ కల్తీపై సిబిఐ విచారణ జరిపించాలని జిల్లా టిడిపి అధికార ప్రతినిధి పి.మునిశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ శ్రీవారి ప్రసాదాల్లో జంతువుల కొవ్వుతో అపవిత్రం చేసిన వ్యవహారంపై వెంటనే విచారణ చేప ట్టాలన్నారు. దోషులను కఠినంగా శిక్షించాలని మునిశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు.

మహారాజశ్రీ గౌరవనీయులైన మొదటి అదనపు జిల్లా కోర్టు, కడప

M.V.O.P.No. 367/2018

బెల్లం రత్నమ్‌రాజు,
బెల్లం సారమ్మ. ...పిటీషనర్స్

Vs

డి.కమల కుమారి, భర్త ధార రాజశేఖర్, వయసు 21 సంవత్సరములు, హిందూ, డోర్‌నెం.12/556, నియర్ స్లోక ఇంటర్‌నేషనల్ స్కూల్, వేంపల్లి టౌన్ అండ్ మండలం, కడప జిల్లా. ...నాల్గవ రెస్పాండెంట్

నోటీసు

పై నెంబరులోని వాదులు 4వ ప్రతివాది అయిన మీరు మరియు 1,2,3వ ప్రతివాదులపైన పైన పేర్కొన్న వాదులు/ క్లెయిమెంట్స్ నష్టపరిహారము కోరుతూ క్లెయిమ్ పిటిషన్ దాఖలు చేసివున్నారు. అట్టి పిటిషన్ నందు 4వ ప్రతివాది అయిన మీకు ఏమైన ఆక్షేపణలున్న ఎడల 15.10.2024వ తేదీన ఉదయం 10.30 గంటలకు పైకోర్టు ఎదుట హాజరు కావలయును. అట్లు లేనంతట మీ పరోక్షముగా తీర్మానించబడును.

వై.యన్.నాగభూషణరెడ్డి, బి.కాం.,బి.ఎల్.,
పిటిషనర్లు తరపున న్యాయవాది,
కడప.

BEFORE THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL CUM PRL. DISTRICT JUDGE, KADAPA

M.V.O.P.No. 373 of 2023

Between:
Battala Steen William ...Claimant

And

Y. Venkata Subbaiah & 2 others. ...Respondents

NOTICE TO 2ND RESPONDENT

Gutha Teja Krishna son of G. Murali Mohan age not known, but major, owner of the Car bearing No. AP. 21 BG 1144, residing at D.No. 2/293, Nehru Nagar, Chinna Chowk, Kadapa City, Kadapa District.

The above named claimant filed the above MVOP for the grant of compensation against respondents 1 to 3 under Section 166 of M.V.Act for the injuries sustained by him in a Motor Vehicle Accident that occurred on 19-03-2023. Being a 2nd respondent if you got any objection, appear before the above mentioned Hon'ble Court on 24-09- 2024 at 10.30 a.m. failing which the matter will be decided as exparte.

//By Order of the Hon'ble Court//

G. SIVASANKAR REDDY
Advocate, KADAPA.

రాజశ్రీ కమలాపురం జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో

O.S.No. 146/2023

వి.విశ్వనాథరెడ్డి, వయస్సు 40 సంIIలు, S/o వి.చిన్ననాగ మల్లారెడ్డి, R/o యర్రగుడిపాడు (V), కమలాపురం మంII, వైఎస్ఆర్ జిల్లా. ...వాది

Vs

సంబటూరు రామలింగారెడ్డి, S/o సుబ్బారెడ్డి, వయస్సు 55 సంIIలు, R/o సల్లతిమ్మాయపల్లి (V), కమలాపురం మంII, వైఎస్ఆర్ జిల్లా. ...ప్రతివాది

దావా సమను

రాజశ్రీ కమలాపురం జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో వాది మీ పైన దావాను ప్రోనోటు డబ్బుల వసూలు చేయుటకు O.S.No.146/2023 దాఖలు చేసినారు. మీయొక్క హాజరు కు గాను 27.09.2024 ఉII10.30 గంటలకు వాయిదా వున్నది. ప్రతివాది అయిన మీరు 27.09.2024 ఉదయం 10.30 గంటలకు పై తెలిపిన కోర్టులో ఖుద్దున గానీ, వకీలు ద్వారా గాని హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. అట్లు మీరు 27.9.2024 ఉదయం 10.30 నిII హాజరు కాని యెడల దావాను మీ పరోక్షమున తీర్మానించబ డునని తెలియజేయడమైనది.

//By Order of the Court//

బి.సుబ్బారెడ్డి, B.Com.,B.L.,
అడ్వకేటు, కమలాపురం.

మహారాజశ్రీ ప్రొద్దుటూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

E.P.No. 21/2022 in O.S.No.350/2017

మారెడ్డి భాగ్యలక్ష్మి, భర్త లక్ష్మీక్రిష్ణారెడ్డి, వయస్సు 50 సంIIలు, గృహిణి, సాకిన్ డోర్‌నెం.23/60, నాగలకట్ట వీధి, జమ్మలమడుగు, కడప జిల్లా. ...పిటిషనర్/డి. హెచ్ఆర్

Vs

గాలి శ్రీనాథరెడ్డి, తండ్రి రామచంద్రారెడ్డి, వయస్సు 51 సంIIలు, చిట్స్ వ్యాపారం, సాకిన్ డోర్‌నెం.26/847-7-4-1, గురువయ్యతోట, ప్రొద్దుటూరు, కడప జిల్లా. ...రెస్పాండెంట్/జె.డిఆర్.

రెస్పాండెంట్U/O 21 Rule 54 నోటీసు

పిటిషనరు/డి. హెచ్ఆర్, E.P. మొత్తం మరియు, దానికి అగు వడ్డీని రాబట్టుకొనుటకు గాను రెస్పాండెంట్ అయిన నీ తాలుకు E.P. షెడ్యూలు ఆస్తిని జప్తు చేయకోరుచు పై నెంబరు E.P. ని దాఖలు చేసియున్నారు. అట్టి E.P. నందు రెస్పాండెంట్ అయిన నీవు హాజరు అగుటకు గాను వాయిదా 30.09.2024వ తేదీన ఉంటువున్నది. కావున అట్టి దినం ఉదయం 10.30 గంటలకు నీవు పై రాజశ్రీ కోర్టు వారి ఎదుట ఖుద్దున గాని, వకీలు ద్వారా గాని హాజరయి ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. అట్లు లేని యెడల నీ పరోక్షమున E.P. ని తీర్మానించబడునని తెలియజేయడమైనది.

వాయిదా : 30.09.2024

//కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

ఎస్.చంద్రశేఖర్ రెడ్డి
అడ్వకేట్, జమ్మలమడుగు.

IN THE COURT OF THE HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE KADAPA

O.S.No. 467/2023

Palle Ravishekar Reddy S/o Venkat Reddy, age 41 years, Hindu, RTC Driver, resident of Velugu palle Village, Sidhout Mandal, Kadapa District. ... Plaintiff

And

G. Venkata Raju S/o G.Rama Raju, age 45 years, Hindu, D.No. 1/60, Chimmumiyapet, Kadapa city, Kadapa District. ...Defendant

SUMMONS

Whereas the plaintiff has instituted a suit against you for recovery of money you are here by summoned to appear before the Hon'ble III Addl. Junior Civil Judge, Kadapa in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some other person able to ans wer all such questions on the 16th day of October, 2024 at 10-30-AM,in the forenoon answ er the suit and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of defense. Take notice that, in defaults of your appearance on the day before the Hon'ble III Addl. Junior Civil Judge, Kadapa the suit will be heard and determined in your absence.

//By Order of Court//

P.CHENNA REDDY
N.PRAVEEN KUMAR REDDY
Advocates, KADAPA.